WWW.EPAPER.MAHADAILY.COM

ANN తెలుగు

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

28-1-2025



## ఖమ్మం నగరంలో సుందరీకరణ

ఖమ్మం సిటి, జనవరి 27, మహా: ఖమ్మం నగరపాలక సంస్థ సుందరీకరణలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది. నగరంలోని ప్రధాన రహదారుల డివైడర్లపై పూల మొక్కలు నాటడంతో పచ్చదనం, ఆహ్లాదకర వాతావరణం నెలకొంది.



06

## ఆయిల్ పామ్ సాగుపై దృష్టి పెట్టండి

- అంతర్పంటలతో ఆదాయం వృద్ధి
- అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు చేరాలి
- ఎకరానికి 52 వేల రూపాయల సబ్సిడీ
- రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల

04



## కేసుల విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదు

- నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవు
- అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- ర్యాష్ డ్రైవింగ్ చేస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు
- నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

03





# ఇదేం భరోసా!

- రైతుల ఆశలు అడియాశలు..
- ప్రభుత్వం తీరుపై మండిపడుతున్న ప్రజలు...
- మార్చి 31 ప్రకటనపై ప్రజల నిరసన

ఖమ్మం, మహా:

రైతుల ఆశలపై కాంగ్రెస్ ప్రభుత్వం నీళు చల్లింది. ఏడాది కాలం నుంచి ఎదురు చూస్తున్న అన్నదాతను కనికరిం చడానికి పాలకులకు మనసు కరగడం లేదు. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు ప్రజల సహనానికి పరీక్ష పెట్టే మాదిరిగా ప్రవర్తిస్తుంది. ఖరీఫ్, రబీ పంటల సీజన్ ఒకటి తరువాత ఒకటి కలగమ నంలో కలిసిపోతున్న పాలకులు మాత్రం అవేమీ పట్టనట్లుగా తమ పట్టిన కుందేలుకు మూడే కాళ్లనట్లుగా వ్యవహరిస్తున్నారు. ప్రజా ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వానికి క్షేత్రస్థాయిలో పరిస్థితి మాత్రం భిన్నంగా ఉంది. ఏ ప్రభుత్వము అమలు చేయని సంక్షేమ పథకాలు తాము మాత్రమే అమలు చేస్తున్నామని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్న అమాత్యులకు ప్రజల నుంచి శాపనార్థాలు పెరిగిపోతున్నాయి.

02

### వివరాలు

జిల్లా వ్యాప్తంగా అధికారులు ఈనెల 21వ తేదీ నుండి 24వ తేదీ వరకు 589 గ్రామపం చాయతీలలో గ్రామసభలు నిర్వహించి, ఇప్పటి వరకు 51,571 దరఖాస్తులు స్వీకరించ బడ్డాయి.

గ్రామ సభల ద్వారా ప్రజలు మరోమారు ఇంద్రమ్మ ఇల్లు, రైతు భరోసా, రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు.

ప్రభుత్వం దీన్ని సాకుగా చూపిస్తూ పథకాల అమలను తెలివిగా మరో మారు వాయిదా వేసింది.

ఆరు గ్యారంటీల అమలు సమయంలో ప్రజలందరూ పెద్ద ఎత్తున దరఖాస్తు చేసుకుని ఉన్నారు.

FOLLOW: @ANNTELUGU
28-1-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# ఇదేం భరోసా!




**ఖమ్మం, జనవరి 27, మహా:** రైతుల ఆశలపై కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లుచల్లింది. ఏడాది కాలం నుంచి ఎదురుచూస్తున్న అన్నదాతను కనికరించడానికి పాలకులకు మనసు కరగడం లేదు. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు ప్రజల సహనానికి పరీక్ష పెట్టే మాదిరిగా ప్రవర్తిస్తుంది. ఖరీఫ్, రబీ పంటల సీజన్ ఒకటి తరువాత ఒకటి కలగమనంలో కలిసిపోతున్న పాలకులు మాత్రం అవేమీ పట్టనట్లుగా తమ పట్టిన కుందేలుకు మూడే కాళ్లనట్లుగా వ్యవహరిస్తున్నారు. ప్రజా ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వానికి క్షేత్రస్థాయిలో పరిస్థితి మాత్రం భిన్నంగా ఉంది. ఏ ప్రభుత్వము అమలు చేయని సంక్షేమ పథకాలు తాము మాత్రమే అమలు చేస్తున్నామని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్న అమాత్యులకు ప్రజల నుంచి శాపనార్థాలు పెరిగిపోతున్నాయి. ఇదిగో అదిగో అంటూ కాలయాపన చేస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజల నుంచి దూరం చేస్తున్నారు తప్ప అమలు చేసేందుకు సాహసించకపోవడం వలన ప్రజలు అసహనానికి గురవుతున్నారు. ఈనెల 26వ తేదీ నుండి సంక్షేమ పథకాలు ప్రజలకు అందజేస్తున్నామని ఆర్భాటంగా గ్రామసభలు సర్వేలు నిర్వహించిన ఫలాలు మాత్రం ప్రజలకు దూరమవుతున్నాయి. ప్రధానంగా ఏడాదిన్నర కాలం నుండి రైతు భరోసా పథకానికి వాయిదాలు వేస్తూనే ఉన్నారు. అజగా సోమవారం నుండి రైతు భరోసా ద్వారా విధులు మంజూరు అవుతాయని అన్నదాతలు ఎంతగానో ఎదురు చూశారు. వారి ఆశలను కాంగ్రెస్ ప్రభుత్వం నీరుగార్చింది. కేవలం ఎంపిక చేసిన గ్రామాల్లో మాత్రమే రైతు భరోసాలు మంజూరు చేసి మిగిలినవారికి మార్చి 30 తేదీ వరకు విడతల వారీగా నిధులు మంజూరు చేస్తామని తేల్చి చెప్పింది. దీంతో రైతాంగం సర్వత్ర ప్రభుత్వం తీరుపై మండిపడుతున్నారు. ఎంపిక చేసిన గ్రామాల్లో మాత్రమే నిధులు మంజూరు చేసి మిగిలిన వారికి రైతు భరోసా నిధులు వేయకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు రెండు లక్షల 45 వేల మంది రైతులకు రైతు భరోసా ద్వారా మంజూరు కావలసి ఉండగా కేవలం 21 మండలాలోని 21 గ్రామాలకు చెందిన 20,802 రైతులకు 28.42 కోట్లు మంజూరు చేశారు. మిగిలిన వారి విషయంలో దాటవేత ధోరణి అవలంబిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి ఇప్పటివరకు మూడు పర్యాయాలుగా రైతు భరోసా నిధులు మంజూరు చేయకపోవడం పట్ల రైతులు అసంతృప్తితో ఉండడమే కాకుండా ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారంగా కాకుండా పాత విధానంలోని నిధులు మంజూరు చేశారు. ఎన్నికల సమయంలో ఎకరానికి 7500 చొప్పున రైతు భరోసా ద్వారా పెట్టుబడి సాయం చేస్తామని చెప్పినవారు ఇప్పుడు కేవలం గత ప్రభుత్వం ఇచ్చినట్లుగానే ఆ సహాయాన్ని 6000 కి పరిమితం చేశారు. ఈ క్రమంలో రైతులు పాలకుల తీరుపై మండిపడుతున్నారు. అదేవిధంగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ భరోసా వంటి కార్యక్రమాలను కూడా ఎంపిక చేసిన గ్రామాలకి పరిమితం చేస్తూ మిగిలిన వారికి తర్వాత ఇస్తామని మరోమారు వాయిదా పద్ధతిని అవలంబిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా అధికారులు ఈనెల 21వ తేదీ నుండి 24వ తేదీ వరకు 589 గ్రామపంచాయతీలలో గ్రామసభలు నిర్వహించి, ఇప్పటి వరకు 51,571 దరఖాస్తులు స్వీకరించబడ్డాయి. గ్రామ సభల ద్వారా ప్రజలు మరోమారు ఇంద్రమ్మ ఇల్లు, రైతు భరోసా, రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వం దీన్ని సాకుగా చూపిస్తూ పథకాల అమలను తెలివిగా మరో మారు వాయిదా వేసింది. ఆరు గ్యారంటీల అమలు సమయంలో ప్రజలందరూ పెద్ద ఎత్తున దరఖాస్తు చేసుకుని ఉన్నారు. ఆ దరఖాస్తులను పట్టించుకోకుండా మరల ప్రభుత్వం సర్వే పేరిట నెల 15 రోజులు పాటు కాలయాపన చేసింది. అది సరిపోక మరో మారు గ్రామసభలు, దరఖాస్తుల సేకరణ పేరుతో కాలయాపన చేస్తూ దాటేవేత ధోరణి అవలంబిస్తుంది. ఈనెల 26 నుంచి పూర్తిస్థాయిలో అమలు కావలసిన సంక్షేమ పథకాలను మార్చి 31 నాటికి పూర్తి చేస్తామని ప్రశాంతంగా పాలకులు మాట మార్చి ప్రజలకు శఠగోపం పెట్టారు. ఏడాది కాలంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు కాస్త అసంతృప్తిగా ఉన్నప్పటికీ 26 నుంచి అమలు చేయాల్సిన హామీలను మరో మారు వాయిదా వేయడంతో ప్రజలు పాలకుల తీరుని చీదరించుకుంటున్నారు. ఇప్పటికైనా పాలకులు ధోరణి మార్చుకొని సంక్షేమ పథకాలను కాలయాపన చేయకుండా అందజేస్తే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మరో మారు ఆదరించే అవకాశం ఉంది.

## ఏసీబీకి పట్టుబడ్డ మున్సిపల్ వార్డు ఆఫీసర్

**సత్తుపల్లి రూరల్, జనవరి 27, మహా:** ఖమ్మం జిల్లా సత్తుపల్లి మున్సిపాలిటీలో వార్డు ఆఫీసర్ గా పనిచేస్తున్న ఉద్యోగి ఒకరు లంచం తీసుకుంటుండగా సోమవారం మధ్యాహ్నం ఎ సి బీ అధికారులు వలపన్ని పట్టుకున్నారు. ఏసీబీ డిఎస్పి రమేష్ తెలిపిన వివరాల ప్రకారం సత్తుపల్లి మున్సిపాలిటీ లో 23 వార్డ్ ఆఫీసర్ గా విధులు నిర్వర్తిస్తున్న పొరుగు సేవల ఉద్యోగి వినోద్ రూ. 2500 లంచం తీసుకుంటూ ఏసీబీకి దొరికిపోయాడ న్నారు.ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు , ఉండేందుకు వీలుగా జాబితాలో పేరు చేర్పిస్తానని ఆశ చూపాడు అన్నారు. లబ్ధిదారుల జాబితాలో ఎంపిక ప్రక్రియకు 3000 రూపాయలు ఇవ్వాలని కోరగా . లబ్ధిదారులు 2500 రూపాయలు ఇచ్చేందుకు అంగీకరించారన్నారు. ఈ సభ ఈ సమాచారాన్ని ఏసీబీకి తెలియజేయగా వారు అప్రమత్తమై లంచంగా చెల్లించే నోట్లను వారు రికార్డ్ చేసుకుని వార్డ్ ఆఫీసర్ వినోద్ ను కలిసేందుకు లబ్ధిదారుని వెనక వీరు వెళ్లారు. డబ్బులు సిద్ధంగా ఉన్నాయి ఎక్కడికి రావాలని అడగగా పాత సెంటర్ జ్యూస్ పాయింట్ లో ఉంటాను రమ్మని చెప్పాడన్నారు. డబ్బులు డబ్బులు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా



ఏసిపి అధికారులు పట్టుకున్నారు. ఆయనను వరంగల్ ఏసీబీ కోర్టులో హాజరుప్రస్తామని ఏసిబి డిఎస్పి రమేష్ పత్రిక విలేకరులు తెలిపారు.

## బిఆర్ఎస్ నాయకులపై దాడిని ఖండించిన ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

**ఖమ్మం సిటీ, జనవరి 27 , మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చంద్రుగొండ మండలం, బెండాలపాడు గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన నాలుగు పథకాలను అమలు చేయడంలో భాగంగా నిర్వహించిన సభలో ఘర్షణ చోటు చేసుకుంది. బెండాలపాడు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు కోడెం రవి పై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దాడి చేయగా, అతని తలకు తీవ్ర గాయమైంది. గాయపడిన కోడెం రవిని వెంటనే ఖమ్మం కార్తీక్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో చేర్పించారు. గాయపడిన రవిని పరామర్శించేందుకు ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తాతా మధుసూదన్ హాస్పిటల్‌కు వెళ్లి రవిని అతని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “ఇటువంటి దాడులు ప్రజాస్వామ్య వ్యవస్థకు మచ్చగానే కాదు, తక్షణమే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. దాడికి పాల్పడిన ప్రతి ఒక్కరిపై కఠిన చర్యలు తీసుకునేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుంది,” అని



స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ అశ్వరావుపేట శాసనసభ్యులు మెచ్చ నాగేశ్వరరావు, ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, మేడ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు. రవిపై దాడిని తీవ్రంగా ఖండిస్తూ, గాయపడిన కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ పూర్తి సహకారం అందజేస్తుందని హామీ ఇచ్చారు.

## మావోయిస్టుల ఘాతుకం

**చర్ల, మహా:** ఛత్తీస్ ఘడ్,బీజాపూర్ జిల్లాలోని బైరంగార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కేశముండి గ్రామానికి చెందిన భద్రు అనే వ్యక్తిని ఇన్ ఫార్మర్ నెపంతో తన ఇంట్లోనే మావోయిస్టులు నరికి దారుణంగా హత్య చేశారు. హత్య చేసిన అనంతరం నిషేధిత సిపిఐ (మావోయిస్ట్) బైరామ్‌గఢ్ ఏరియా కమిటీ కరపత్రాన్ని సంఘటనా స్థలం వద్ద వదిలారు.జిల్లాలో నిర్వహిస్తున్న మావోయిస్టు వ్యతిరేక ప్రచారంలో పోలీసులు నిరంతరం విజయం సాధించడం వల్ల మావోయిస్టు సంస్థ చాలా నష్టపోయిందని... కొత్త పోలీస్ క్యాంపుల



నిర్మాణం వల్ల మావోయిస్టుల ప్రభావం తగ్గిపోతోందన్నారు. మావోయిస్టులు అమాయక గిరిజన గ్రామస్తులపై తమ కోపాన్ని వెళ్లగక్కుతున్నారని... దేశద్రోహం లేదా పోలీసు ఇన్ఫార్మర్ల ఆరోపణలు చేస్తూ భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నారన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు

## ఇంటర్మీడియట్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి : అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్



**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 29 నుండి ఫిబ్రవరి 22 వరకు జరిగే ప్రాక్టికల్ పరీక్షలు, మార్చి 5 నుంచి 25 వరకు జరిగే పరీక్షలు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం లో 10173 మంది రెండవ సంవత్సరం 10,062 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షలు జిల్లాలో 65 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షలు ఉదయం 9.00 నుంచి మధ్యాహ్నం 12 వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు రెండు సెక్షన్లలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్యం, మెడికల్ శిబిరాలు, ఆర్టీసీ బస్ సౌకర్యాలు కల్పించాలని అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. పరీక్షలు నిర్వహించే రోజుల్లో 144 సెక్షన్ అమలు తప్పక ఉండాలని , కేంద్రాల దగ్గరలో ఉన్న జిరాక్స్ కేంద్రాలను మూసి వేయాలని సూచించారు. ఏ ఒక్క కేంద్రంలో సెల్ ఫోన్ అనుమతించ వద్దని, పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థులకు ప్రత్యేక తరగతులను ప్రణాళిక బద్దంగా నిర్వహించాలని ఆదేశించారు. విద్యలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యార్థులకు మానసిక వికాస తరగతులను నిర్వహించి వారిలో పరీక్షల పట్ల ఉన్న భయాందోళన తొలగించాలని అన్నారు. పరీక్షలను సజావుగా నిర్వహించి నూరు శాతం ఉత్తీర్ణతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సిహెచ్. వెంకటేశ్వరరావు, కొత్తగూడెం ఏ ఆర్ డి ఎస్ పి సత్యనారాయణ ,టేకులపల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సులోచన రాణి , ఎగ్జామినేషన్ కోఆర్డినేటర్ అరవింద్ బాబు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యం సంక్షేమ రాజ్యం



**కామేపల్లి జనవరి 27 (మహా)** ఇందిరమ్మ రాజ్యం తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమాన్ని కోరు కుంటుంది ఎల్లప్పుడూ ప్రజలకు మంచి చేయాలని చూస్తుంది అని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గత పది సంవత్సరాల కాలంలో సంక్షేమం అంటే కేవలం కొంతమంది స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి స్థానిక తాసిల్దార్ సుధాకర్ మండల్ పరిషత్ అభివృద్ధి అధికారి రవీందర్ మండల వ్యవసాయ అధికారి తారా దేవి సొసైటీ చైర్మన్లు పుచ్చకాయల వీరభద్రం ధనియాకుల హనుమంతరావు బావ్ సింగ్ గబ్రు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ జన్మనిస్తే హెల్మెట్ పునర్జన్మ నిస్తుంది

**సత్తుపల్లి, జనవరి 27: మహా:** ద్విచక్ర వాహనం నడిపేవారు హెల్మెట్,కారు నడిపేవారు స్వీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి.ముందుగా బయలుదేరండి. " నిదానంగా వాహనం నడపండి,క్షేమంగా గమ్యాన్ని చేరండి" అని సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జే.ఎన్. శ్రీనివాస రావు అన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జనవరి 1 నుంచి 31 వరకు రవాణా శాఖ ఆధ్వర్యంలో "జాతీయ రోడ్డు భద్రత అవగాహన మాసోత్సవాలు" జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన స్థానిక శ్రీ నారాయణ కళాశాలలో సహాయ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ దినేష్ తో కలిసి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎం.వి.ఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ..రోడ్డు ప్రమాదాలు నివారణ లక్ష్యంగా ఈ మాస ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన వారు మాత్రమే లైసెన్స్ తీసుకొని వాహనాలు నడపాలని సూచించారు.

# కేసుల విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదు

నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవు

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

ర్యాష్ డ్రైవింగ్ చేస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు

నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు





**కొత్తగూడెం, మహా:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. నిషేధిత గంజాయి, పీడీఏస్ బియ్యం అక్రమ రవాణా, మట్కా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిషేధిత గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. దొంగతనం కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి, భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి (బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. ట్రాఫిక్ నియమాలను పాటించకుండా మద్యం సేవించి వాహనాలను నడుపుతూ, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం గత నెలలో వర్టికల్స్ వారీగా విధుల నిర్వహణలో ప్రతిభ కనబరిచిన అధికారులు సిబ్బందికి ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ సింగ్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి, జిల్లాలోని సిఐలు, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి అండగా ఆశ్రయ సేవా సొసైటీ



**బోనకల్,జనవరి 27, మహా:** మండలంలో గల లక్ష్మీపురం గ్రామంలో రోడ్డు నిర్మాణం పనులలో జరిగిన రోడ్డు ప్రమాదం లో గత వారంక్రితం మృతి చెందిన యంగల నవీన్ (25) యువకుడు కుటుంబానికి. 50కేజీల బియ్యం 5వేల రూపాయల నగదును గోవిందాపురం (ఎల్)గ్రామ పంచాయితీ పారిశుధ్య కార్మికుడు మందా వెంకయ్య చేతులు మీదుగా నవీన్ భార్యకు అందించారు.ఆశ్రయసంస్థ అధ్యక్షుడు ఇరుగు నవీన్ మాట్లడుతూఇంత చిన్న వయసు లో నవీన్ మృతి చెందటం చాలా బాధాకరమని ఇద్దరు పిల్లలును భార్య పరిస్థితినీ చూసి విచారం వ్యక్తం చేశారు.లక్ష్మిపురం గ్రామం అంటే తన కుటుంబం లాగా భావిస్తానని ఇరుగు నవీన్ అన్నారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు మందా వెంకయ్య, విజయ రాజు ,మర్రి ప్రవీణ్,యూత్ కాంగ్రెస్ నాయకుడు గడ్డిపర్తి వెంకటేష్,రిపోర్టర్ యంగల గౌతం, ఇరుగు రమేష్,కుక్కల నిఖిల్,పాటిమళ్ళ వంశీ,ఇరుగు కిరణ్, నవీన్. కొరివి వంశి, తదితరులు పాల్గొన్నారు...

## గంగమ్మ తల్లి దేవాలయం అభివృద్ధికి కృషి



**నేలకొండపల్లి, జనవరి 27 మహా:** గంగమ్మ తల్లి దేవాలయం అభివృద్ధి ని శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని కమిటి చైర్మన్ మన్నె రవి పేర్కొన్నారు. సోమవారం స్థానిక దేవాలయంలో యాదవ సంఘం, గంగమ్మ కమిటి ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. దేవాలయం నూతన కమిటి పై చర్చించారు. కమిటిలో చైర్మన్ గా మన్నె రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యాక్షుడు గా కురాకుల ఉపేందర్, కోశాధికారి గా మొగరపు రోశయ్య, కమిటి సభ్యులు గా తెల్లమేకల శేషుబాబు, దోతి చంద్రం, చిలకల ఉపేందర్, దిడ్డు రాములు, రేపాకుల కుమార్, మెట్టేల సంపత్, చిన్నబోయిన మల్లయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.... దేవాలయం అభివృద్ధికి పాటుపడుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మన్నె కృష్ణారావు. గొలుసు రవి తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన నిర్వహణపై అధికారుల ఆగ్రహం

**బోనకల్,జనవరి 27,మహా:** మండలంలో గల కస్తూరిబా బాలికల పాఠశాలను సోమవారం మధ్యాహ్నం మండల అధికారులు తహసిల్దార్ అన్నిశెట్టి పున్నం చందర్,ఎంపీడీవో రూరావత్ రమాదేవి,ఎంఈఓ దామాల పుల్లయ్య, గిరిదావర్ గుగులోతు లక్ష్మణ్,తనిఖీ చేశారు, పాఠశాలలో గల వంటగది,సామాన్లు భద్రపరుచు గది,మధ్యాహ్న భోజనానీ, పరిశీ లించి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నాణ్యమైన కూరగాయలను అందిం చాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం నాణ్యమైన విద్య అందించాలని వారు సూచించారు, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని, తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని,విద్యార్థుల కోసం ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందన్నారు.



# ఆయిల్ పామ్ సాగుపై దృష్టి పెట్టండి

**అంతర్పంటలతో ఆదాయం వృద్ధి** | **అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు చేరాలి** | **ఎకరానికి 52 వేల రూపాయల సబ్సిడీ** | **రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల**

**ఖమ్మం, జనవరి 27,మహా:** రైతులు ఆయిల్ పామ్ సాగుపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. సోమవారం మంత్రి, ఖమ్మం నగరంలోని 15వ డివిజన్ లో పర్యటించి 8 కోట్ల 45 లక్షలతో అల్లీపురం నుండి రామకృష్ణపురం వరకు, అల్లీపురం నుండి జంగాల కాలనీ వరకు, అల్లీపురం ఎన్.టి.ఆర్. విగ్రహం నుండి ధంసలాపురం వరకు చేపట్టిన 3 రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంటలు ఇక్కడ కొంత మంది రైతులు బాగా వేసారని, మిగిలిన రైతులు కూడా ఆయిల్ పామ్ కు మారాలని, ఎకరానికి 52 వేల రూపాయల సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుందని, మిర్చి, పత్తి, వరి పంటల కంటే అధికంగా లాభం వస్తుందని, మూడు సంవత్సరాల వరకు కూరగాయలు, ఇతర అంతర పంటల వల్ల ఆదాయం వస్తుందని అన్నారు. భూములు ప్రస్తుతం బంగారంతో సమానమని, మన దగ్గర వాతావరణం, ఎరువుల బట్టి తెగుల్లు వస్తున్నాయని, పత్తి, మిర్చి పంటల దిగుబడి తగ్గిపోతుందని, రైతులు ఈ అంశాలను గమనించాలని, ఆయిల్ పామ్ పంటతో కోతుల బాధ, తుఫాను ఇబ్బంది ఉండదని అన్నారు.
15వ డివిజన్ లో ఉన్న విద్యుత్ స్తంభాలు మార్చిన తర్వాత బీటీ రోడ్డు పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం మనం చేసే పని 10 కాలాల పాటు ఉండాలని, రోడ్డుపై ర్యాంపులు తొలగించా లని అన్నారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా మనం కూడా మారాలని అన్నారు.
ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం 25 వేల కోట్లు కావాలని, రైతు భరోసా క్రింద 10 వేల కోట్లు ఇస్తున్నామని, రుణమాఫీ క్రింద 21 వేల కోట్లు, రైతు బీమా క్రింద 3 వేల కోట్లు ఖర్చు చేశామని అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధికి చర్యలు చేపట్టామని, అక్కడ ప్లాస్టిక్ నిషేధమని అన్నారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, రెవెన్యూ డివిజన్ అధికారి నరసింహా రావు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఇఇ యుగంధర రావు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, కార్పొరేటర్లు కరుణ, కమర్తపు మురళి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మా ప్రభుత్వం పేదల ప్రభుత్వం...

ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించామని, 500 గ్యాస్ సిలిండర్ సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు వంటి పథకాలు అమలు చేశామని అన్నారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆదివారం రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, రైతు భరోసా పథకాలు ప్రారంభించామని అన్నారు.పేద ప్రజలకు సంబంధించిన పథకాలు పేదలకు అందేలా చూడాలని, గ్రామాలలో అసలైన అర్హులకు పథకాలు చేరాలని, ఎవరైనా అనర్హులు పథకాలకు ఎంపికైతే అధికారులకు సంపూర్ణ సమాచారం అందించాలని మంత్రి సూచించారు.రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం 40 వేల కోట్లకు పైగా ఖర్చు పెట్టిందని అన్నారు. రైతు భరోసా క్రింద వ్యవసాయం చేయని భూములకు సహాయం తొలగించాలని అన్నారు. రైతు భరోసా క్రింద ఎకరానికి 12 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. అనర్హులకు పథకాలు చేరితే అభివృద్ధి కుంటు పడుతుందని అన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

### 12 మందికి రూ.4.10 లక్షల మేరకు లబ్ధి



**ఖమ్మం సిటి, జనవరి 27, మహా:** ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్లలో అత్యవసర వైద్య సేవలు పొందిన పేదలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఖమ్మం ఎంపీ క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ మేరకు లబ్ధిదారులకు కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్, టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, కార్పొరేటర్ దొడ్డా నగేష్ చెక్కులను అందజేశారు. ముదిగొండ, బోనకల్, దమ్మపేట, జూలూరుపాడు, పెనుబల్లి, ఖమ్మం అర్బన్ మండలాలకు చెందిన 12 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 4.10 లక్షల విలువ చేసే చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్, టీపీసీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, కార్పొరేటర్ దొడ్డా నగేష్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వ సత్వర చర్యలతో పేదల ఆరోగ్యానికి భరోసా అందిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర ఓబీసీ మహిళా వైస్ చైర్మన్ హారికా నాయుడు, నాయకులు మొగిలిచర్ల సైదులు, ఎయిర్ టెల్ నర్సింహారావు, షేక్ సమీరా తదితరులు పాల్గొన్నారు

## వేసవిలో నాణ్యమైన విద్యుత్ సరఫరా

### నోడల్ అధికారులకు డిప్యూటీ సీఎం ఆదేశాలు

**ఖమ్మం, జనవరి 27, మహా:** రాష్ట్రవ్యాప్తంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం నోడల్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. రానున్న వేసవిలో విద్యుత్ సమస్యల నివారణకు, వినియోగదారులకు నిరాటంకంగా విద్యుత్ అందించేందుకు సన్నద్ధత అవసరమని ఆయన పేర్కొన్నారు. నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ పరిధిలోని 16 జిల్లాల్లో నోడల్ అధికారులను నియమించి, జనవరి 29 నుండి సంబంధిత జిల్లాల్లో పర్యవేక్షణ చేపట్టాలని నిర్ణయించారు. విద్యుత్ సరఫరాకు సంబంధించి వేసవి కార్యాచరణ ప్రణాళికపై సమీక్షా సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమీక్ష ద్వారా వేసవిలో విద్యుత్ సరఫరా లోపాలు లేకుండా, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది..

## ఖమ్మం నగరంలో నర్సరీ ఏర్పాటుకు భూమి కేటాయింపు



**ఖమ్మం సిటి, జనవరి 27, మహా:** ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో మొక్కల పెంపకానికి నర్సరీ ఏర్పాటు చేయాలని కమిషనర్ కలెక్టర్‌ను అభ్యర్థించగా, దీనికి సానుకూలంగా స్పందించిన కలెక్టర్ గారు సంబంధిత రెవెన్యూ అధికారులను సర్వే నిర్వహించేందుకు ఆదేశించారు. సర్వే అనంతరం, 52వ డివిజన్‌లోని ఎన్‌ఎస్పీ భూమిలో 36 కుంటల స్థలాన్ని గుర్తించి, పంచనామా చేసి మున్సిపల్ అధికారులకు అప్పగించడం జరిగింది. ఈ భూమి నర్సరీ ఏర్పాటుకు ఉపయోగపడుతుందని మున్సిపల్ అధికారులు తెలియజేశారు. మొక్కల పెంపకానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేయనున్న ఈ నర్సరీ ద్వారా పచ్చదనానికి తోడ్పాటు అందించడంతో పాటు, ఖమ్మం నగరంలో పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలు సాధ్యమవుతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

FOLLOW: @ANNTELUGU
28-1-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# పెండింగ్ లేకుండా దరఖాస్తులు చూడండి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ

**ఖమ్మం, మహా:** ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యత తో పరిష్కరించి, పెండింగ్ లేకుండా చూడాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన జి. మౌనిక తనకు సొంత ఇండ్లు లేకపోయినా ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో తన పేరు రాలేదని, తనకు ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, చింతకాని తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. కొణిజెర్ల మండలం అమ్మపాలెం గ్రామానికి చెందిన కుర్రా వీరభద్రం, సర్వేనెంబర్ 298/అ లో ఎకరం భూమి తన భార్య పేరు మీద రికార్డులలో నమోదయిందని, డిసెంబర్ 12, 2016న తన భార్య చనిపోయిందని, ఆ భూమి తన పేరుపై నమోదు చేయాలని దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఆ భూమిని ఇతరుల పేరిట మార్పిడి చేసి పట్టా పుస్తకం జారీ చేశారని, దీనిపై విచారణ జరిపి తప్పుడు పట్టాను రద్దుచేసి తన పేరు మీద పట్టా జారీ చేయగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కొణిజెర్ల కు రాస్తూ వెంటనే విచారణ చేపట్టి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.



తల్లాడ మండలం రామానుజవరం గ్రామానికి చెందిన శీలం నరేందర్ రెడ్డి తమ గ్రామంలో గృహ నివాసాల మధ్య మొబైల్ టవర్ ఉందని, దీనిని తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మండల పంచాయతీ అధికారికి రాస్తూ ఈ అంశంపై గ్రామసభ నిర్వహించి నిర్ణయం తీసుకోవాలని అన్నారు. పువ్వాడ నగర్ గ్రామానికి చెందిన షేక్ సాదిక్ పాషా తాను గతంలో ఐక్యరాజ్య సమితిలో ప్రసంగించానని, తనకు గత డిసెంబర్ నెలలో మంత్రి పర్యటన సందర్భంగా గ్రామంలో ఖాళీగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని అధికారులకు ఆదేశించారని, తనకు ఇప్పటివరకు ఇండ్లు కేటాయించలేదని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, రెవెన్యూ డివిజన్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏవో ఎన్. అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మృత్యు మృగాలుగా వీధి కుక్కలు

### లేగ దూడలపై దాడి

**అశ్వారావుపేట, జనవరి 27, మహా:** అశ్వారావుపేట పట్టణంలో వీధి కుక్కల బెడద తీవ్రంగా పెరుగుతోంది. సోమవారం కోనేరు బజారు ప్రాంతంలో జరిగిన ఘటన స్థానికులను తీవ్రంగా ఆందోళనకు గురిచేసింది. తానికొండ కొండయ్య అనే రైతు గొడ్లసావిడిలోకి వీధి కుక్కల గుంపు చొరబడి, కట్టేసి ఉన్న నాలుగు లేగ దూడలపై దాడి చేయగా, అవి తీవ్రంగా గాయపడ్డాయి. కుక్కల దాడిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన రైతుపై కూడా అవి తిరగబడ్డాయి. గ్రామస్థులు కర్రలతో కేకలు వేస్తూ వాటిని తరిమివేసినప్పటికీ, పారిపోయిన కుక్కలు పక్కింట్లో ఉన్న గేదపై దాడి చేశాయి. ఈ ఘటనతో స్థానికులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వీధి కుక్కల బెడద పశువులకు మాత్రమే కాకుండా ప్రజల ప్రాణాలకు సైతం ప్రమాదకరంగా మారుతుందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీధి కుక్కల సమస్యపై అనేక ఫిర్యాదులు చేసినప్పటికీ, సంబంధిత అధికారుల నుంచి ఎలాంటి చర్యలు లేవని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. తక్షణమే కుక్కల సమస్యపై చర్యలు తీసుకోవాలని, లేదంటే అమాయక ప్రాణాలకు ముప్పు తప్పదని వారు హెచ్చరించారు.

## శాఖమూరి రమేష్ పై అక్రమ కేసులు కొట్టివేత



**నేలకొండపల్లి, జనవరి 27 మహా:** స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్, మండల పరిషత్ మాజీ వైస్ ఎంపీపీ శాఖ మూరి రమేష్ పై సోమ వారం కేసు కొట్టివేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని గువ్వలగూడెం గ్రామానికి చెందిన శాఖమూరి రమేష్, ప్రస్తుత మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు లకు ప్రధాన అనుచరుడుగా ఉన్నారు. కాగా పార్టీలో కీలకంగా కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. దీంతో గత ప్రభుత్వం హాయంలో అప్పటి ప్రజాప్రతినిధులు రమేష్ పై కక్ష సాధింపు లో భాగంగా అక్రమ కేసులు బనాయించారు. ఇటీవల నే రమేష్ పై ఉన్న రౌడీషీటర్ ను ఎత్తివేశారు. చట్ట పరంగా రమేష్ పోరాడారని అన్నారు. పలు అక్రమ కేసులు కొట్టివేసినట్లు పేర్కొన్నారు. క్లీన్చిట్ రావటం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## క్షేత్ర స్థాయిలో ప్రతీ అధికారి అందుబాటులో ఉండాలి

**నేలకొండపల్లి, జనవరి 27 మహా:** గ్రామ స్థాయి లో అన్ని శాఖల అధికారులు గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉండాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం. యర్రయ్య సూచించారు. మండల పరిషత్ కార్యాలయం లో సోమవారం అన్ని శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. గత నెలలో జరిగిన సమావేశంలో వచ్చిన అంశాల పై వాటి పరిష్కారాల ను అడిగి తెలుసుకున్నారు. శాఖల వారీగా సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రభుత్వం మంజూరు చేసిన అన్ని శాఖల పనులను శరవేగంగా పూర్తి చేయాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల లో పనులలో వేగం పెంచాలని సూచించారు. పనుల పట్ల నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. వసతి గృహాలలో విద్యార్థులకు అందించే మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని అన్నారు. అంగన్ వాడీ కేంద్రాలలో పౌష్టికాహారం ను పర్యవేక్షించాలని అన్నారు.

## వృద్ధాశ్రమానికి బియ్యం వితరణ

**మణుగూరు, మహా:** కంది విజయలక్ష్మి జ్ఞాపకార్థం ఆరిఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమానికి యాభై కిలోల బియ్యం, కూరగాయలు సింగరేణి కార్మికుడు ఓసి-2 ఆపరేటర్ కంది వెంకటేశ్వర్లు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో దాత కంది వెంకటేశ్వర్లు, ఆపరేటర్ బత్తుల కృష్ణ, సింగరేణి సేవా సమితి సభ్యులు యస్ డి నా సర్ పాషా, అంగోత్ మంగీలాల్, వృద్ధాశ్రమం నిర్వాహకులు షేక్ మెహరాజ్ తదితరులు పాల్గొన్నారు.



FOLLOW: @ANNTELUGU
28-1-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



# ఖమ్మం నగరంలో సుందరీకరణ

**ఖమ్మం సిటి, జనవరి 27, మహా:** ఖమ్మం నగరపాలక సంస్థ సుందరీకరణలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది. నగరంలోని ప్రధాన రహదారుల డివైడర్లపై పూల మొక్కలు నాటడంతో పచ్చదనం, ఆహ్లాదకర వాతావరణం నెలకొంది. మున్సిపల్ అధికారులు, గార్డెన్ డివైడర్ మెయింటెనెన్స్ వర్కర్స్ సమన్వయంతో ఈ మొక్కల సంరక్షణ కొనసాగుతోంది. ఈ చర్యలతో నగరంలో పర్యావరణ హితమైన మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. పూలతో అలంకరించిన డివైడర్లు ఇప్పుడు నగరాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చుతున్నాయి. సుందరీకరణ ద్వారా పర్యావరణ పరిరక్షణలో ముందు నిలుస్తున్న ఖమ్మం నగరపాలక సంస్థకు నగర ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు.



# నులి పురుగుల నివారణకు చర్యలు తీసుకోవాలి

## ఫిబ్రవరి 10న మాత్రలు వేయించాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ

**ఖమ్మం, జనవరి -27: మహా:** నులి పురుగుల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నులిపురుగుల నివారణ, కుష్టు వ్యాధిగ్రస్తుల చికిత్స అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఫిబ్రవరి 10 న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని జిల్లాలో 19 సంవత్సరాల వయస్సు లోపు ఉన్న పిల్లలందరికి తప్పనిసరిగా మాత్రలు వేయించాలని అధికారులకు సూచించారు. నులి పురుగులు చాలా ప్రమాదకరమని, వీటి వల్ల రక్త హీనతతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, వీటిని నివారిస్తే ఆరోగ్యంగా వుండవచ్చునని అన్నారు. జిల్లాలోని 1840 అంగన్వాడి కేంద్రాల్లోని 74 వేల 641 మంది ఒకటి నుండి ఐదు సంవత్సరాల పిల్లలకు, 1618 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలోని, జూనియర్ కళాశాలల్లో గుర్తించిన మొత్తం 2 లక్షల 36 వేల 676 మంది విద్యార్థులు, మొత్తం 3 లక్షల 11 వేల 317 మంది ఒకటి నుండి 19 సంవత్సరాల పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను వేయాలని అన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రం, ప్రైవేట్ పాఠశాల, ప్రభుత్వ పాఠశాల జూనియర్ కళాశాలలకు నులి పురుగుల మాత్రలు ఏ పి.హెచ్.సి. నుంచి వెళ్ళాలో మ్యాప్ చేసి పెట్టుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలో అవసరమైన మేర నులిపురుగుల నివారణ మాత్రలను అందుబాటులో ఉంచుకున్నామని అధికారులు అదనపు కలెక్టర్ కు వివరించారు. 1339 మంది ఆశావర్కర్లు, 1739 మంది అంగన్వాడి టీచర్లు, 1260 మంది వైద్య సిబ్బంది నులి పురుగుల నివారణ కార్యక్రమంలో పాల్గొంటారని అధికారులు తెలిపారు. ఫిబ్రవరి 10 నాడు మాత్రలు అందించని విద్యార్థులకు తప్పనిసరిగా ఫిబ్రవరి 17 నాడు అందించాలని, జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలలు, కళాశాలలకు ముందస్తు సమాచారం అందించి పూర్తి స్థాయిలో విద్యార్థులు ఆ రోజు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. గ్రామాలలో స్థానిక



నాయకులు, పంచాయతి కార్యదర్శులు సైతం తమ గ్రామాలో పూర్తి స్థాయిలో విద్యార్థులకు మాత్రలు అందేలా పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న ప్రతి పిల్ల వాడికి తప్పనిసరిగా మాత్రలు అందే విధంగా జిల్లా విద్యాశాఖ అధికారి చర్యలు తీసుకోవాలని, పాఠశాలలకు జాతీయ నూలిపురుగుల నివారణ దినోత్సవ నిర్వహణ, మాత్రల పంపిణీపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. నులిపురుగుల నివారణ మాత్రల కార్యక్రమం విజయవంతంగా చేస్తే అనీమియా వంటి వ్యాధుల విస్తరణ తగ్గిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమం అమలుపట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, ఏ ఒక విద్యార్థి మిగలకుండా ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా మాత్రలు అందజేయాలని అన్నారు. జనవరి 30 నాడు గ్రామ స్థాయిలో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించి కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించాలని, మనకు కుష్టు వ్యాధిగ్రస్తులు తగ్గుతున్నప్పటికీ ఇప్పటికీ ఆ వ్యాధి వస్తుందని అన్నారు. ఒంటిపై ఎలాంటి మచ్చలు ఉన్న వైద్యులను సంప్రదించాలనే అవగాహన ప్రజలకు కల్పించే దిశగా ఈ గ్రామ సభలు జరపాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. బి. కళావతి బాయి, ఎయిడ్స్, లెప్రసీ నియంత్రణ అధికారి, అడిషనల్ డి.ఎం. అండ్ హెచ్.ఓ. డా. వెంకట రమణ, డిఇఓ సోమశేఖరశర్మ, డిడబ్ల్యూఓ కె. రాంగోపాల్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు పథకాలు నిజమైన అర్హులైన లబ్ధిదారులకు అందించాలి

## ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వినతి



**కామేపల్లి జనవరి 27 (మహా):** కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులకు ఎంపిక చేసి అమలు చేయడంలో జరిగినటువంటి అవకతవకలను సరిచేసి సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా రైతు భరోసా సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు మాత్రమే ఇవ్వాలని, సోమవారం మండల కేంద్రంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్యకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కార్యవర్గ సభ్యులు ఎన్ వి రాకేష్ వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజమైనటువంటి లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందకుండా సమగ్రమైనటువంటి సర్వే చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే వివరాలు వెల్లడించడంలో కానీ, రేషన్ కార్డు లబ్ధిదారుల వివరాలు వెల్లడించడంలో ప్రభుత్వం నిజమైనటువంటి లబ్ధిదారులను విస్మరించిందన్నారు. కేవలం కొద్దిమంది పేర్లను మాత్రమే ప్రకటించి వారికి అందిస్తాము అని చెప్పడం సరైనటువంటిది కాదు అన్నారు. పథకాలను అధికార పార్టీ నాయకులు కార్యకర్తలు తమకు దగ్గరగా ఉన్న బంధు వర్గాలకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మంజూరు చేసే విధంగా పైరవీలు చేస్తున్నారని నిజమైన లబ్ధిదారులకు పథకాలు అందటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ మండల్ నాయకులు చల్లా రాజు కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్ననాటి స్నేహితుల గొప్ప మనసు

**ఖమ్మంరూరల్, జనవరి 27, మహా:** ఖమ్మంరూరల్ మండలంలోని కామంచికల్ హైస్కూల్ 2009,10 టెన్త్బ్యాచ్ విద్యార్థులు సోమవారం గొప్ప మనసు చాటుకున్నారు. తమతో పాటు చదువుకున్న చిన్ననాటి స్నేహితులకు మేమున్నామంటూ అండగా నిలిచారు. దారేడు గ్రామానికి చెందిన వారి స్నేహితుడు షేక్ జాఫర్కు అనారోగ్యంతో బాధపడుతుండగా.. రూ.15వేలు అందజేశారు. అలాగే ఇటీవల భర్తలను కోల్పోయిన కామంచికల్ గ్రామానికి చెందిన స్నేహితురాల్లు చింతకాయల కల్పన, ఉసికల కృష్ణకుమారికి చేరో రూ.9వేల చొప్పున ఇద్దరికి ఆర్థికసహాయం చేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు జంగాల శరత్, ఉసికల రవి, వెంకటకృష్ణ, బి. నాగరాజు, మానన, ఆంజనేయులు, ఎమ్ నాగరాజు, వెంకటేష్, నాగేశ్వరరావు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

